
10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 25 నవంబర్ 2024 | పేజీలు 8

Government of Telangana


Statement of Encumbrance on Property (EC)

Statement of Encumbrance on Agricultural land with Survey number 227/అ/2/1/1/1/6 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :కూసంపూడి రాకేష్ వర్మ Khata No : 60385 Survey No : 227/అ/2/1/1/1/6 Extent (Ac. Gts) : 0.0800 Passbook No : T06040050407 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) ఎం నాగరాజు(MANTHENA NAGA RAJU) కూసంపూడి రాకేష్ వర్మ(KUSAMPUDI RAKESH VARMA) కొడకండ్ల కమల్ కిశోర్ రెడ్డి(KODAKANDLA KAMAL KISHORE REDDY) జ్యోతి కలిదిండి(JYOTHI KALIDINDI) యం కల్యాణ్ చక్రవర్తి(MANTHINA KALYANA CHAKRAVARTHY) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300827955 Original survey No - 227/అ/2/1/1/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 458/2023 |
| 2 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/అ/2/1/1/1 Extent (Ac. Gts) : 9.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) మంతెన రవివర్మ రాజు(MANTHENA RAVI VARMA RAJU) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300842571 Original survey No - 227/అ/2/1/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 457/2023 |
| 3 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/అ/2/1/1 Extent (Ac. Gts) : 10.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) యం కల్యాణ్ చక్రవర్తి(MANTHINA KALYANA CHAKRAVARTHY) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300842747 Original survey No - 227/అ/2/1 Original Extent (Ac. Gts) - Transacted Extent (Ac. Gts) - Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 456/2023 |
| 4 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/అ/2/1 Extent (Ac. Gts) : 11.3300 Passbook No : T06040050400 | 25/10/2023 | నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (SE) మండాది కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్(MANDADI CONSTRUCTIONS PVT LTD) (BU) | Transacted through SALE DEED With transaction No. : 2300827340 Original survey No - 227/అ/2 Original Extent (Ac. Gts) - 13.3300 Transacted Extent (Ac. Gts) - 2.0000 Market Value - 29388240.00 | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal 455/2023 |
| 5 | Pattadar Name :నాగభూషణం నంబూరి Khata No : 60377 Survey No : 227/అ/2 Extent (Ac. Gts) : 13.3300 Passbook No : T06040050400 | 11/10/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) నాగభూషణం నంబూరి(NAGABHUSHANAM NAMBURI) (CL) | Transacted through HOUSE_SITE Transaction No. : HS2300007611 Original survey No - 227/అ Original Extent (Ac. Gts) - 200.0000 Transacted Extent (Ac. Gts) - 13.3300 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |

This document has been generated from http://dharani.telangana.gov.in on : 15/04/2024 2:48 PM Page 1 of 2

Disclaimer – Above Encumbrance details are based on the transaction done in Dharani Portal from 29th Oct 2020 onwards.



Thu May 02 2024 2:31:11 PM

Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

Application Number: 46826 Statement Number: 157325845

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
Village: BAHADURPALLE, Survey Number: 227,227/1,

Search has been made in Book 1 and in the indexes relating to 41 years from 01-01-1983 to 01-05-2024 for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/58 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 174/A EXTENT: 204SQ.Yds EAST SIDE PORTION OF PLOT Boundaries: [N]: ZILLA PARISHAD ROAD [S] PLOT NO. 174 [E]: PLOT NO. 124/(PART) [W]: PLOT NO. 174/A (WEST SIDE PART) Link Doct: 13486/2006 Book-1 of SRO 1504 | (R) 29-04-2024 (E) 02-04-2024 (P) 29-04-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 1428000 Cons.Value:Rs. 1428000 | 1.(EX)JAYA PRAKASH AAKARAPU REPRESENTED BY RAJULAPATI HARI MOHAN (SPA FILE NO.3618/IMP/2024) 2.(CL)RAJULAPATI SRINIVASA RAO | 0/0 5356/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 2/58 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 174/A EXTENT: 204SQ.Yds WEST SIDE PORTION OF PLOT Boundaries: [N]: ZILLA PARISHAD ROAD [S] PLOT NO. 174 [E]: PLOT NO. 174/A (EAST SIDE PART) [W]: 30'-0" WIDE ROAD Link Doct: 13486/2006 Book-1 of SRO 1504 | (R) 29-04-2024 (E) 02-04-2024 (P) 29-04-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 1428000 Cons.Value:Rs. 1428000 | 1.(EX)JAYA PRAKASH AAKARAPU REPRESENTED BY LAGGALA SHIVA KRISHNA(SPA FILE NO.3617/IMP/2024) 2.(CL)LAGGALA VENKAT RAO | 0/0 5355/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 3/58 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 228 PLOT: 166 EXTENT: 250SQ.Yds Boundaries: [N]: PLOT.NO.167 [S] PLOT.NO.165 [E]: 30' WIDE ROAD [W]: PLOT.NO.189 Link Doct: 1123/1981 Book-1 of SRO 1504 Link Doct: 4210/2013 Book-1 of SRO 1504 | (R) 27-04-2024 (E) 27-04-2024 (P) 27-04-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 1750000 Cons.Value:Rs. 1750000 | 1.(EX)J P MENON 2.(EX)B RAVI SHANKAR RAO (AGPA HOLDER) 3.(CL)BELLAM SREENIVASA RAO | 0/0 5310/2024 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| 4/58 | VILL/COL: BAHADURPALLE/BAHADURPALLY VILLAGE, BAHADURPALLY X ROAD, M W-B: 0-0 SURVEY: 227/1 PLOT: 95 101 EXTENT: 640SQ.Yds Boundaries: [N]: 30' WIDE ROAD [S] PLOT.NOS.96 | (R) 23-04-2024 (E) 23-04-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. | 1.(EX)G S N V ANJANEYA BABU 2.(CL)RAVELLA PRIYANKA | 0/0 5099/2024 [1] of SRO MEDCHAL |

- 2021 జూన్ 30న వేలంపాట నిలిచి పోయిన..! ఆ ఐదు ప్లాట్‌లు.. 2024 జనవరి 8న రిజిస్ట్రేషన్‌లు..
- 2021లో "పెన్ పవర్" దినపత్రిక బాధ్యత, వరుస కథనాలతో అక్రమార్కుల వేలం నిలిపి వేసింది..
- రెవెన్యూ అధికారుల "బాధ్యతా రహితం" అవే ఐదు ప్లాట్‌లు 2024లో రిజిస్ట్రేషన్‌లు చేయడమే..
- వరుస కథనాలు వచ్చినా "దున్నపోతుమీద వర్షంపడిన" చందంగా రెవెన్యూ నిర్లక్ష్యం..
- ధరణీ రిజిస్ట్రేషన్‌లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యధేచ్ఛగా రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియపై పలు కథనాలు..
- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సాకుతో అక్రమ రిజిస్ట్రేషన్‌లపై రెవెన్యూ చర్యలకు దూరం..

# ఆ ఐదు ప్లాట్‌ల విక్రయం..!

# కోర్టు ఖర్చులకేనట..!

**ప్రభుత్వ స్థలం విక్రయించి.. ఆడబ్బుతో ప్రభుత్వంపైనే గెలిచే గొప్ప అవకాశం..**

- హైకోర్టు పరిధిలో ఉన్న బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిపై సంచలనాత్మక గుసగుసలు..!
- రెండు రోజుల్లో హైకోర్టు తీర్పు కబ్జాదారుల అనుకూలంగా రాబోతుందట..?
- 227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ వివాదం కేసు గత 20 ఏళ్ళుగా హైకోర్టులోనే..

-2లో

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 24:** చట్టంలో ఏ మేరకు లోపాలు ఉన్నాయో కానీ..! కబ్జాదారులపై జిల్లా కలెక్టర్‌లు సైతం చర్యలు తీసుకోలేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని రూపొందించారని అర్ధమవుతుంది.. ప్రభుత్వ భూములు పరాధీనం చేయడమే ఏకైక లక్ష్యంగా స్వ రాష్ట్రంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి.. ఈ పట్టింపు లేని ప్రభుత్వాలతో రాబోయే రోజుల్లో..! ప్రజలు ఇంకా ఎన్నిదారుణాలను చవి చూడాల్సి వస్తుందోనని భయాందోళన చెందుతున్నారు.. ఫిర్యాదులు చేసినా సమాధానం ఉండదు..! ప్రశ్నించే వారికి జవాబుదారీ తనం మచ్చుకు కూడా లేదు.. సహచట్టం కింద సమాచారం కోరితే కనీస నిబంధనలు పాటించరు..!వారం వారం ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కేవలం మొక్కుబడిగానే మిగిలింది.. అధికారులకు నచ్చితే వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులను సైతం అక్రమార్కులకు "బహుదూర్‌పల్లి సర్వే నెం.227 వలె" కట్టబెడతారు.. నచ్చకపోతే పేదలు నిర్మించుకున్న 60 గజాల్లోని ఇళ్ళను సైతం కూల్చివేస్తారు.. అధికారుల వ్యవహార శైలిని దేనితో పోల్చాలి..? పాలకులను ఏవిధంగా చూడాలి..? ఎవరని నిందించాలి..? గుడ్డిగా ఓట్లువేసి గెలిపిస్తున్న ప్రజలనా..? అధికారాలు కల్పించి భూ పరిరక్షణ బాధ్యత అప్పగిస్తే..! సిఫార్సుల పేరుతో కొందరికి, ముడుపులతో మరి కొందరికి ప్రభుత్వ భూములు పట్టం కడుతున్నారు.. ఈ ప్రక్రియ ఏ చట్టంలో ఉంది..? కిందిస్థాయి అధికారులు తప్పుదారి పడితే పై అధికారులు సరిచేయాలి..! ఆపై అధికారులు సైతం పక్కదారి పడితే..! పాలకులు దారిలో పెట్టాలి..! కానీ ఈ ముగ్గురు తెలంగాణలో సమపాళ్ళలో వ్యవహరిస్తే..? నియంతృత్వ పరిపాలనా విధానాన్ని తలపిస్తుంది..



ప్రజాధనం వృదాచేసి.. ప్రభుత్వ స్థలంలో రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు..




227 ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుపై.. కూల్చివేసిన "కమ్మ సేవాసమితి కమాన్.. మళ్ళీ నిర్మాణం..

# మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు.. అదంతా తప్పుడు ప్రచారం





**హైదరాబాద్ పెన్ పవర్:**తన ఇల్లు బఫర్ జోన్ లో ఉందంటూ వస్తున్న ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైదరాబాద్ యూసఫ్ గూడలోని కృష్ణకాంత్ పార్క్ దిగువన ఉన్న తన ఇల్లు.. 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించారని చెప్పారు. తన ఇల్లు బఫర్ జోన్లో ఉందని సోషల్ మీడియాతో పాటు కొన్ని పేపర్లలో వచ్చిన వార్తలో ఎలాంటి వాస్తవం

-3లో

# లగచర్లలో ప్రజలు తిరగబడడంతో ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాట మార్చారు

- లగచర్లలో ఏర్పాటయ్యేది ఇండస్ట్రియల్ కారిడార్ అన్న హరీశ్ రావు
- మండిపడిన హరీశ్ రావు
- కాంగ్రెస్ ఏడో గ్యారంటీ ఇక్కడ ఖూనీ అయిందని వ్యాఖ్యలు



-3లో

# ఆ ఐదు ప్లాట్‌ల విక్రయం..! కోర్టు ఖర్చులకేనట..!


పెన్ పవర్

ముగ్గురు కలెక్టర్లు..! తహశీల్దార్లు..! 353 ఎకరాల కథా చిత్రం..!


పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ముగ్గురు కలెక్టర్లు..! తహశీల్దార్లు..! 353 ఎకరాల కథా చిత్రం..!


పెన్ పవర్

తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP

ముగ్గురు కలెక్టర్లు..! ముగ్గురు తహశీల్దార్లు..! 353 ఎకరాల కథా చిత్రం..!







బడా బాబులకు అధికారులు ఎప్పుడైనా దాసోహమే అంటూ మరోసారి నిరూపించారు.. స్థానిక తహశీల్దార్ మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు కబ్జాదారుల కంటే రెండింతల పంతంతో, 227 ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షల ప్రజాధనంతో సీసీరోడ్డు నిర్మించారు.. తాము తలుచుకుంటే ఎంతకైనా బరితెగిస్తామని "విలేఖరిపై" కేసుపెట్టి నిరూపించారు.. ల్యాండ్ రికార్డులకు రక్షణగా ఉండి, సర్కార్ ఆస్తులను కాపాడాల్సిన సంబంధిత అధికారులే..! ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేయడం విశేషం.. మరో వింత ఏంటంటే..! ఇండ్ల ప్లాట్‌లుగా ఉన్న ప్రభుత్వ భూమిని గుంటల్లోకి మరుస్తూ ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేశారు సరే.. మళ్ళీ పట్టా పాసు బుక్కులు, నాలా కన్వర్శన్‌లు ఏంటి..? ముక్కు ఏది అంటే తలచుట్టూ తిప్పి ఇదే అన్నాడట వెనుకటికి ఒకడు అలా ఉంది అధికారుల తీరు.. ఈ వ్యవహారం చూసిన ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది..

-

**మొదటి పేజి తరువాయి**

మేడ్చల్ జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం ఏం చెబితే అదే ఫైనల్..! ఎందుకంటే అధికారాలు కలిగిన అధికారులు కనుక..! ధరణీ లోపాలు అక్రమార్కులకు వరంగా మారాయి.. కానీ కొందరికి మాత్రమే.. అధికారులకు చెప్పుకోవడానికో సాకు దొరికితే చాలు..! ఇక తిరుగు ఉండదు..! ఏళ్ళ తరబడి కోర్టు పెండింగ్‌లో ఉన్న సమస్యలు అయినా సరే ఇట్టే తీరుస్తారు.. కబ్జాదారులు అనుకున్న కార్యం అధికారులు అమలు చేస్తారని దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్‌లతో రుజువైంది.. జిల్లా అధికార యంత్రాంగంతో పాటు, డివిజనల్, మండల స్థాయి అధికారులు ఉన్నప్పటికీ అందరూ కబ్జాదారుల కోసమే విధులు నిర్వర్తించడం పలు విమర్శలకు తావిస్తోంది.. బహుదూర్‌పల్లి 227 సర్కారీ జమీన్‌పై హైకోర్టు డైరెక్షన్‌తో సుదీర్ఘ విచారణ, దర్యాప్తు అనంతరం.. 2009లో అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ ఇచ్చిన నివేదికను సైతం అపహాస్యం చేస్తూ.. ప్రస్తుత అధికార యంత్రాంగం రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియలో ప్రధానులు కావడం విశేషం.. 353.35 ఎకరాలు సుమారు రూ.2 వేలకోట్లు విలువైన సర్కార్ స్థలాన్ని రెండున్నర ఏళ్ళలో..!చట్టంలోని లోపాలతో ధరణీ రిజిస్ట్రేషన్‌ల ద్వారా బహిరంగంగానే కట్టబెట్టిన రెవెన్యూ అధికారులు.. మరో మార్గంలో మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు కొనసాగుతుంటే..! ప్రేక్షక పాత్ర పోషించారు..

## 2021 జూన్ 30న వేలంపాట కథా కమామీషు..

మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఎంతకు దిగజారి పోయిందో చూడవచ్చు.. అక్రమార్కులతో ఏ మేరకు కుమ్మక్కు అయ్యారో గమనించండి.. ప్రభుత్వ స్థలాలు విక్రయించి.. ప్రభుత్వం పైనే గెలుస్తారట.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిని విక్రయించేందుకు..! జూన్ 20న కబ్జాదారుల జనరల్ బాడీ సమావేశం నిర్ణయం తీసుకుని ఓ ప్రముఖ తెలుగు దినపత్రికలో ఐదు ప్లాట్‌లు విక్రయానికి 2021 జూన్ 23న ప్రకటన విడుదల చేశారు.. వేలం తేది:30 జూన్ 2021న కోర్టు కేసుకు లోబడి వేలంపాట వేస్తున్నట్లు వచ్చిన ప్రకటనతో "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలతో అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు..! వేలం నిలిచిపోయింది కానీ సాక్ష్యాలు చూపించినా..! అధికారుల చర్యలు శూన్యం..

## కట్ చేస్తే..! ఆ ఐదు ప్లాట్‌లు 2024 జనవరి 8న రిజిస్ట్రేషన్‌లు..

అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2021 జూన్‌లో ప్రభుత్వ స్థలంలో ప్లాట్‌లకి వేలంపాట నిలిచిపోయింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే..! "ఆ ఐదు ప్లాట్‌లను" సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ "ఏ అర్హతతో" రిజిస్ట్రేషన్‌లు చేశాడో..! మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో, దుండిగల్ తహశీల్దార్, సమాధానం చెబుతారా..? తెలియక జరిగాయని భావించినప్పటికీ..! కనీసం రిజిస్ట్రేషన్‌లు రద్దుకు ప్రయత్నం చేశారా..? పైగా ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్లు ఎవరిని ఉద్ధరించడానికి..? కమ్మ సేవాసమితిపై మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి అంత ప్రేమ ఎందుకో..? వార్తలు రాసిన విలేఖరిపై తహశీల్దార్‌తో కేసు పెట్టి సీసీరోడ్డు వేసేంత దృఢమైన సంబంధమా..? కంచే చేనుమేస్తే కాపాడేదెవరు..?

### ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా శ్రీ సాయినాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లి॥ సర్వే నెంబరు 227/1, 228 లో గల ప్లాటు నెంబర్లు 323, 331, 332, 333 మరియు 334 విక్రయించుటకు గాను తేది. 20/06/2021 నాడు జరిగిన GB సమావేశములో తీర్మానము చేయబడినది. అట్టి ప్లాట్లు కొనదలచినవారు సొసైటి ఆఫీసుకు No: 7416051920 తేది. 30/06/21 వరకు నమోదు చేసుకోనగలరు. కోర్టు కేసుకు లోబడి విక్రయము జరపబడును.

శ్రీ సాయినాథ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లి॥
(TBC - 344)
బహదూర్‌పల్లి

2021 జూన్ 23న ఓ తెలుగు దినపత్రికలో వచ్చిన ప్రకటన.. ఫైల్ ఫోటో..


2021 జూన్ 30న.. వేలంపాటలో డబ్బుల లెక్కింపు.. నాటి ఫైల్ ఫోటో..

## సర్వే నెంబర్ 227లో తాజా గుసగుసలు..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో తాజాగా కొత్త కబుర్లు వినిపిస్తున్నాయి.. ఇదెక్కడి విడ్డూరమో..! అధికారుల చేతగాని తనమో తెలియదు కానీ..!కోర్టు ఖర్చుల కోసం ప్రభుత్వ స్థలాలు విక్రయించి.. ప్రభుత్వం పైనే గెలుస్తారట.. మరో ముఖ్య విషయం ఏమిటంటే "రేపో-మాపో" సాయినాథ్ సొసైటీకి అనుకూలంగా హైకోర్టు తీర్పు వస్తుందని జరుగుతున్న ప్రచారాన్ని ఓ ముఖ్యమైనహోవ్యక్తినుండి వచ్చిన సమాచారమే.. అందరూ దేవుడికి మొక్కుకోండి అంటూ గ్రూపుల్లో సూచించారని భోగట్ట.. ఏదో సామెత చెప్పినట్లు.. "పిల్లి చేతగానిదైతే..! ఎలుక నాట్యం చేస్తుందట"..! అక్రమార్కుల చలాకీతనం, అధికారుల సహకార ధోరణి వెరసి రూ.2 వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు స్పష్టమవుతుంది.. ధరణీ రిజిస్ట్రేషన్‌లు,పట్టా పాసు బుక్కులు, నాలా కన్వర్శన్‌లు, బహిరంగంగా ప్లాట్‌ల రిజిస్ట్రేషన్‌లు, సీసీరోడ్ల నిర్మాణాలు, అక్రమ షెడ్లపై చర్యల లేమి, అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు..

# ఢిల్లీకి పోటీగా హైదరాబాద్.. సిటీలో ఎక్కడెక్కడ డేంజర్ ప్లేస్ లు అంటే?

హైదరాబాద్ పెన్ పవర్:ఒకవైపు చల్లటి గాలులతో పాటు వాయు కాలుష్యం కూడా నగరాల్లో విపరీతంగా పెరిగిపోతుంది. హైదరాబాద్ కూడా డేంజర్ బెల్స్ మోగిస్తుంది. ఢిల్లీతో సమానంగా హైదరాబాద్ లో కూడా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. ఇలాగే కొనసాగితే హైదరాబాద్ కూడా ఢిల్లీకి అతి త్వరగా చేరువయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. హైదరాబాద్ లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోయాయి. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాంక్రీట్ జంగిల్ గా మారిన నగరంలో అనేక కారణాలు వాయు కాలుష్యానికి కారణాలుగా అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే వ్యాధుల బారిన పడతారని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.




**ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్...**

హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వాయు కాలుష్యం పెరిగిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోయాయి. ప్రధానంగా కూకట్ పల్లి, మూసాపేట, బాలానగర్, నాంపల్లి, మొహిదీపట్నంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరుకుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రయాణించే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వీలయితే మాస్క్ లను ధరించడం ఉత్తమమని చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పాటు ఒక్కసారిగా వాయు కాలుష్యం పెరిగిందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఉన్న వారు బయటకు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**అధికారులు చర్యలు...**

ఈ ప్రాంతాల్లో హైదరాబాద్ నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మూడు వందలకు క్రాస్ అయిందని చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింత కాలుష్యం పెరిగే అవకాశముందని హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తగిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఢిల్లీతో సమానంగా వాయు కాలుష్యం నమోదవుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యం పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వయో వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులున్నవారు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## లగచర్లలో ప్రజలు తిరగబడడంతో ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాట మార్చారు

హైదరాబాద్ పెన్ పవర్:కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఏర్పాటయ్యేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని సీఎం రేవంత్ రెడ్డి నిన్న వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. లగచర్లలో ప్రజలు, రైతులు తిరగబడడంతో ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాట మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం ఇక్కడ ఖూనీ అయిందని పేర్కొన్నారు. లగచర్లకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వెళ్లనివ్వడంలేదని ఆరోపించారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తున్నట్టు గతంలో గెజిట్ కూడా ఇచ్చారని, ప్రజాగ్రహం రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ అంటున్నారని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడంలేదని ధ్వజమెత్తారు. బాండ్ పేపర్లపై రాసిచ్చి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో విడత దళిత బంధు డబ్బులు అడిగితే దళితులపై దాడి చేశారని మండిపడ్డారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గమనించారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలని హరీశ్ రావు హితవు పలికారు. హుజూరాబాద్ లో హరీశ్ రావు మీడియా సమావేశం ఈ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాలా రోజుల తర్వాత హుజూరాబాద్ జర్నలిస్టులతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అబద్ధాలు ప్రచారం చేయడంలో డబుల్ పీహెచ్ డీ ఇవ్వొచ్చని ఎద్దేవాచేశారు. పట్టపగలు గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడని అన్నారు. "కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మోసం చేశారు. మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పేరుతో మోసం చేయబోయారు. అక్కడకు వెళ్లి మహిళలకు మూడు వేలు, రైతులకు రుణమాఫీ చేస్తాం అన్నారు. సీఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేశారు. వీరిని చూస్తే తెలంగాణలో చేసిన మోసం గుర్తించారు... ఆ మోసాన్ని గ్రహించారు... ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. నూటొక్క దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి మోసం చేశారు" అని విమర్శించారు.

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు.. అదంతా తప్పుడు ప్రచారం

- మొదటి పేజీ తరువాయి

లేదన్నారు రంగనాథ్. కృష్ణకాంత్ పార్కు దిగువున ఉన్న వేలాది ఇళ్ల తర్వాత తన ఇల్లు ఉందన్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏళ్ల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చారని చెప్పారు రంగనాథ్. చెరువు కట్టకు దిగువున10 మీటర్లు దాటితే.. కిందన ఉన్న నివాసాలు ఇరిగేషన్ నిబంధనల మేరకు బఫర్ జోన్ పరిధిలోకి రావని చెప్పారు. చెరువు కట్టకు కిలోమీటరు దూరంలో తమ ఇల్లు ఉందన్నారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాన్ని ఖండిస్తున్నానని చెప్పారు. 44 సంవత్సరాల క్రితం నిర్మించిన అదే ఇంట్లో మా తండ్రితో కలిసి ఉంటున్నామన్నారు. ప్రస్తుత కృష్ణకాంత్ పార్కుగా ఉన్న స్థలంలో సుమారు 25 సంవత్సరాల క్రితం ఒక చెరువు ఉండేదన్నారు రంగనాథ్. చెరువు కట్ట ఎత్తుపై ఆధారపడి దిగువ భాగంలో 5-10 మీటర్ల వరకు ఉన్న స్థలాన్ని బఫర్ జోన్ గా ఇరిగేషన్ శాఖ పరిగణిస్తుందన్నారు రంగనాథ్. యూసఫ్ గూడ కృష్ణకాంత్ పార్క్ దగ్గర ఉన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇల్లు బఫర్ జోన్ లోనే ఉందని.. అది ఒకప్పటి చెరువని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఆరోపించారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో 10 రోజులు ఆంక్షలు




హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో 10 రోజుల పాటు పోలీసు ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. టీజీపీ ఎస్సీ నిర్వహించే డిపార్ట్ మెంటల్ పరీక్షల సందర్భంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 8 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుందని,ఎగ్జామ్ సెంటర్లకు 200మీటర్ల దూరం వరకు నలుగురు, అంతకంటే ఎక్కువ మంది గుంపుగా ఉండొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## బీసీలకు న్యాయం జరగాలనే కులగణన : మంత్రి పొన్నం



హైదరాబాద్ పెన్ పవర్:బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కులాల వారిగా ఐక్యంగా ఉండాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఉప్పల్ బగాయత్ లో జరిగిన దేవాంగ కుల సామూహిక వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనంలో పొన్నం పాల్గొన్నారు. బీసీలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటికొచ్చే సర్వే అధికారులకు పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని సూచించారు పొన్నం ప్రభాకర్.

**ఎన్యుమరేటర్స్ రాకపోతే పిలిచి సర్వే చేయించుకోవాలి**

మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెరిక కుల(పుర గిరి క్షత్రియ)కార్తీక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. పెరిక కులస్తుల కార్తీకమాస వనభోజన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశాలు కుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే చేబడుతుందని.. సర్వేలో పెరిక కులస్థులు అందరూ పాల్గొనాలని సూచించారు. ఎన్యుమరేటర్స్ రాకపోతే పిలిపించుకొని సర్వే నిర్వహించుకోవాలన్నారు.

## క్వింటాకు 7కిలోల తరుగు అయితే కొనుగోలు చేస్తాం..మిల్లర్ల బెదిరింపుతో రైతు ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట: పండించిన ధాన్యం అమ్ముడు పోలేదని రైతు దంపతులు ఆత్మహత్యాయత్నం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించి అమ్ముకునేందుకు ఐకేపీ కేంద్రానికి తీసుకొస్తే మిల్లర్లు చేసిన నిర్వాకానికి రైతు మనస్తాపం చెందాడు. ధాన్యం బాగోలేదని.. లారీలోడును వెనక్కిపంపిస్తే వెక్కివెక్కి ఏడ్చారు..చేసేదేమీ లేక.. ఐకేపీ సెంటర్లోనే బలవన్మరణానికి యత్నించారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారానికి చెందిన గుగులోతు కీమా నాయక్, పున్నమ్మ అనే రైతు దంపతులు ఆదివారం (నవంబర్ 24) స్థానిక ఐకేపీ కేంద్రానికి ధాన్యం అమ్ముకునేందుకు తీసుకొచ్చారు. లారీ లోడు ధాన్యాన్ని ఐకేపీ సెంటర్లో అమ్మేందుకు మిల్లర్లను సంప్రదించగా.. ధాన్యం బాగాలేదు.. ఎక్కువ తరుగు ఇస్తేనే కొనుగోలు చేస్తామని కరాఖండిగా చెప్పేశారు. క్వింటాకు 7కిలోల తరుగు అయితే కొనుగోలు చేస్తామని చెప్పడంతో కీమానాయక్ , పున్నమ్ షాక్ తిన్నారు. ఐకేపీ సెంటర్లో మిల్లర్ల దాష్టీకానికి మనస్తాపం చెందారు.ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశారు. అక్కడున్న రైతులు వారిని అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కీమానాయక్, పున్నమ్మ లకు మద్దతుగా రైతులు ఐకేపీ సెంటర్లో ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్వో సంఘటనాస్థలానికి చేరుకొని రైతుకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# ముస్లింల కోటాలో బీజేపీ పాగా..! 31 ఏళ్ల తర్వాత..



హైదరాబాద్ పెన్ పవర్:దేశవ్యాప్తంగా మహారాష్ట్ర, జార ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చర్చకు దారితీశాయి. మరోసారి ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో సర్వే అంచనాలు తప్పాయి. రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయే కూటమి పాగా వేస్తుందని సర్వేలు వెల్లడించగా.. అనూహ్యంగా జార ఖండ్‌లో ఇండియా కూటమి విజయం సాధించింది. మహారాష్ట్రను ఎన్డీయే కూటమి కైవసం చేసుకోగా.. ఈ రెండు రాష్ట్రాలతోపాటే పలు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు బై పోల్స్ జరిగాయి. వాటిలోనూ ఎన్డీయే కూటమి సత్తా చాటింది. 48 అసెంబ్లీ స్థానాల్లో 25 స్థానాల్లో ఎన్డీయే గెలుపొందింది. రెండు లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ హవా కొనసాగించింది. అయితే.. ఈ ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఆ ఒక్క సీటు గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దేశమంతా అదే సీటుగురించి మాట్లాడుకుంటున్నారు. మరీ ముఖ్యంగా యూపీ రాజకీయ వర్గాల్లో ఇది మరింత హాట్ టాపిక్ అయింది. యూపీలోని మురాదాబాద్ జిల్లా కుందర్కీ నియోజకవర్గంలో 1993 తరువాత ఇంతవరకు బీజేపీ గెలవలేదు. దాదాపుగా 31 ఏళ్లుగా అక్కడ బీజేపీ విజయం సాధించలేకపోయింది. అప్పుడు బీజేపీ తరపున పోటీ చేసిన చంద్రవిజయ్ సింగ్ ఇక్కడ పోటీ చేసి గెలుపొందారు. మూడు దశాబ్దాల తర్వాత 2024 బైపోల్ నిన్నటి ఫలితాల్లో బీజేపీకి చెందిన రామ్‌వీర్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి మొహమ్మద్ రిజ్వాన్‌పై 1,44,791 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.

అయితే.. ఈ నియోజకవర్గం ముస్లింలకు కేరాఫ్ కావడంతో ఇక్కడి అభ్యర్థులు కూడా ముస్లింలే బరిలో నిలిచారు. 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా రామ్‌వీర్ సింగ్ మొదటగా హిందూ వ్యక్తిగా బరిలోకి దిగి సుమారు 2 వేల ఓట్లతో ఓడిపోయారు. ఇక.. ఈ ఉప ఎన్నికల్లో కుందర్కీ నియోజకవర్గం నుంచి రామ్‌వీర్ సింగ్ ఒక్కరే మళ్లీ హిందూ అభ్యర్థిగా బరిలో దిగారు. మిగిలిన 11 మంది అభ్యర్థులు అందరూ కూడా ముస్లింలే. వీరు వివిధ పార్టీల నుంచి బరిలోకి దిగారు. సమాజ్‌వాదీ పార్టీతోపాటు ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం), ఏఐఎంఐఎం, బహుజన సమాజ్ పార్టీలు కూడా అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన రామ్‌వీర్ సింగ్‌కు 1,70,371 ఓట్లు రాగా.. సమాజ్‌వాదీ పార్టీ నుంచి పోటీ చేసిన మొహమ్మద్ రిజ్వాన్‌తో 25,580 ఓట్లు మాత్రమే సాధించి రెండో స్థానంలో నిలిచారు. అంటే.. వీరిద్దరి మధ్య 1,44,791 ఓట్లు ఉంది. ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం) అభ్యర్థి చాంద్ 14,201 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితం అయ్యారు. ఎంఐఎంకు చెందిన మొహమ్మద్ వారిస్‌కు 8,111, బీఎస్పీ నుంచి పోటీ చేసిన రఫతుల్లాకు 1,099 ఓట్లు పడ్డాయి.

కుందర్కీ నియోజకవర్గంలో దాదాపు 60 శాతం మంది ముస్లింలు ఉండగా.. వీరి తీర్పే ప్రధానం. వీరు ఏ అభ్యర్థికి మద్దతు తెలిపితే ఆ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం. అయితే.. ముస్లింల మద్దతు కూడగట్టి ఈ ఉప ఎన్నికల్లో రామ్‌వీర్ సింగ్ గెలుపొందాన్ని ఆ పార్టీ కూడా పెద్ద విషయంగానే పరిగణిస్తున్నది. రామ్‌వీర్ వ్యూహం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మాజీముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ప్రచారంతో

ఈ ఫలితం వచ్చినట్లుగా తెలుస్తోంది. రామ్‌వీర్ సింగ్ ముస్లిం ఏరియాలకు కూడా వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ముస్లింల టోపీ ధరించి మరీ ప్రచారం చేశారు. వారితో మాట్లాడుతూ వారి భాషనే వాడారు. దీంతో ఈ విజయం సాధ్యపడినట్లుగా బీజేపీ నేతలు అంటున్నారు. మొత్తానికి మహారాష్ట్ర ఫలితాలకు మించి ఈ విజయం పార్టీకి ఎంతో కిక్ ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చలికొరికి చంపేస్తుందిగా.. తట్టుకోలేకపోతున్న తెలంగాణ జనం




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో గత కొద్ది రోజులుగా చలి గాలుల తీవ్రత ఎక్కువయింది. ఉదయం పన్నెండు గంటలయినా చలి వీడటం లేదు. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా చలిగాలుల తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు కూడా భయపడిపోతున్నారు. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి. అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అనేక రకాల వ్యాధులు బారిన పడుతున్నారు. ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**సీజనల్ వ్యాధులతో...**

ప్రధానంగా చలి తీవ్రత పెరగడంతో జ్వరంతో పాటు డయేరియా, ఒళ్లు నొప్పులు, దగ్గుతో పాటు చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు ఎక్కువగా సంక్రమించాయని వైద్యులు తెలిపారు. చికెన్ గున్యా, డెంగ్యూతో బాధపడుతూ వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ప్రజలు ఈ వ్యాధుల పట్ల ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. దీర్ఘకాలిక అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వ్యాధిగ్రస్థులతో పాటు చిన్నారులు, వృద్ధులు ప్రధానంగా న్యుమోనియాతో బాధపడే వారు అత్యధికంగా ఆసుపత్రుల్లో చేరే వారి సంఖ్య అధికంగా ఉందని చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడిపోతున్నాయి.

**కనిష్ట ఉష్ణోగ్రతలు...**

సంగారెడ్డి జిల్లా కోహిర్ లో కనిష్టంగా పది డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 9.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక ఏజెన్సీ ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్ లో సైతం చలి తీవ్రత కొనసాగుతుంది. గ్రేటర్ ప్రజలు చలిపులి పంజా దెబ్బకు గజగజ వణికిపోతున్నారు. మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటమే కాకుండా ఉష్ణోగ్రతలు మరింత పతనమయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయాన్నే చలిమంటలు వేసుకుని తీవ్రత నుంచి తమను తాము రక్షించుకోవడానికి ప్రజలు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో ప్రజలు బయటకు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకు రావాలని సూచిస్తున్నారు.

# వెయిటింగ్ ఎంత సేపు అంటే .. నేడు తిరుమల శ్రీవారి దర్శనానికి?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ట్వీట్ ద్వారా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. " కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. చంద్రబాబుగారు వారిపై కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం నాకు ఆవేదన కలిగించింది." అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.




**అంతా తిరోగమనమే...**

"చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీదాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారు." అంటూ ధ్వజమెత్తారు.

**తమ హయాంలో...**

"వైసీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లం. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశాం. తలరాతలను మార్చేది చదువులు మాత్రమేనని గట్టిగా నమ్ముతూ వైయస్సార్‌సీపీ హయాంలో మొత్తం ఈ రెండు పథకాలకే రూ.18వేల కోట్లు వరకూ ఖర్చు చేశాం" అని జగన్ ట్వీట్ చేశారు.

**ఎన్నికల కోడ్ కారణంగా...**

"ఎన్నికల కోడ్ కారణంగా జనవరి-మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్ లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు ఇవ్వనీయకుండా ఇదే కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశారు. పోనీ ఎన్నికలు అయిన తర్వాత వీళ్లు జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదు. అప్పటినుంచి ఒక్కపైసాకూడా చెల్లించడంలేదు. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన పరిస్థితికూడా అంతే. తర్వాత ఏప్రిల్-జూన్, తర్వాత జులై-సెప్టెంబరు త్రైమాసికాలకు సంబంధించి ఫీజులు చెల్లింపులో ఎలాంటి అడుగూ ముందుకు పడ్డంలేదు. ఇప్పుడు అక్టోబరు-డిసెంబరు త్రైమాసికం కూడా సగం గడిచిపోయింది. దీంతో కలుపుకుంటే సుమారు రూ.2,800 కోట్లకుపైగా ఫీజులు రీయింబర్స్ చేయాల్సి ఉంది. మరో రూ.1,100 కోట్లు లాడ్జింగ్, బోర్డింగ్ ఖర్చుల కింద వసతిదీవెన బకాయిలు కూడా ఉన్నాయి. మొత్తంగా బకాయిలు పెట్టిన డబ్బులు డిసెంబర్ నాటికి రూ.3,900 కోట్లకు చేరుకుంటాయి. కానీ, ఈ ప్రభుత్వం తీరుచూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి, కాళ్లేమో గడపకూడా దాటడం లేదు" అంటూ దుయ్యబట్టారు.

**కాలేజీలకు రానివ్వకపోవడంతో...**

"ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వడంలేదు, చదువులు పూర్తిచేసినవారికి బకాయిలు కడితేగానీ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. ఇలా 11 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. చేసేదిలేక తల్లిదండ్రులు అప్పులు చేయడమో, వాటిని తీర్చలేక ఆస్తులు అమ్ముకోవడమో చేయాల్సి వస్తోంది. ఏదారీలేనివారు తమ పిల్లలను పనులకు తీసుకెళ్తున్నారు. చదువులకు నిలయమైన ఏపీలో దౌర్భాగ్యకర పరిస్థితులు ఇవి. ఈ ప్రభుత్వం వచ్చాక ఇసుక స్కాం, లిక్కర్ స్కాం, పేకాట క్లబ్బులు, మాఫియా సామ్రాజ్యాలు, ప్రైవేటీకరణ ముసుగులో స్కాములు చేస్తూ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ పోర్టులను దోచిపెట్టే స్కాంలు తప్ప పిల్లల చదువుల మీద శ్రద్ధలేకుండా పోయింది. వెంటనే అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు విడుదలచేయాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం. పిల్లల చదువులను దెబ్బతీసే చంద్రబాబుగారి నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను." అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# ధూవరులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. లక్షతో పాటు తులం బంగారం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసే దిశగా అడుగులు వేస్తుంది. తాజాగా కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు సిద్ధమయింది. ఇప్పుడు తులం బంగారం దెబ్బయి వేల రూపాయలు దాటేసింది. అంటే ఒక్కొక్క వధువుకు లక్ష నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాదరావు ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.




**ఎన్నికల హామీల అమలులో ...**

ఎన్నికల హామీలలో భాగంగా లక్ష రూపాయల నగదుతో పాటు పెళ్లి చేసుకున్న పేదింటి వధువుకు తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుంది. అయితే ఇప్పటికే పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమయింది. అయితే దీనికి సంబంధించి అర్హతలు ఇంకా నిర్ణయించాల్సి ఉంటుంది. అన్ని సంక్షేమ పథకాలు మాదిరిగానే తెలుపు రంగు కార్డు ఉన్న వారంతా ఈ పథకానికి అర్హులేనని ప్రాథమికంగా అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ఎప్పటి నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలన్న దానిపై ఇంకా స్పష్టత లేదు. తెలంగాణలో పేదింటి వారు ఎన్ని పెళ్లిళ్లు చేసుకున్నారు? ఎంత మొత్తంలో లక్ష నగదుతో పాటు, తులం బంగారాన్ని కూడా ఇచ్చేందుకు అవసరమైన నిధులను సమీకరించాలని రేవంత్ అధికారులను ఆదేశించడంతో త్వరలోనే ఈ పథకం గ్రౌండ్ అయ్యే అవకాశాలున్నాయి.

**సీజన్ మరో రెండు నెలలు...**

పెళ్లిళ్ల సీజన్ మరో రెండు నెలల పాటు ఉండనుండటంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుండటంతో ఈ పథకాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళలను ఆకట్టుకునేలా ఇప్పటికే ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటివి కల్పించారు. దీంతో పాటు కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా అమలు చేస్తే మహిళలకు హామీల అమలులో పెద్దపీట వేసినట్లవుతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా త్వరలో విడుదల చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ సీజన్ నుంచి దీనిని అమలు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించినట్లు సమాచారం. మొత్తం మీద తెలంగాణ మహిళలకు మరో గుడ్ న్యూస్ త్వరలోనే అందనుంది. బహుశ కొత్త ఏడాది నుంచి ఈ పథకం అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అపరిచితుడు.. పోలీసులకు చుక్కలు చూపించిన యువకుడు



**హైదరాబాద్ పెన్ పవర్:** తాగి బండి నడపడమే నేరం అంటే.. మనోడు ఏకంగా రాళ్లతో దాడికి యత్నించి ట్రాఫిక్ పోలీసులకు చుక్కలు చూపించాడు. అపరిచితుడు సినిమాలో హీరోలాగా మల్టిపుల్ పర్సనాలిటీలను పర్ఫార్మెన్స్ చేస్తూ హల్ చల్ చేశాడు.పోలీసులపైనే దాడి చేసి.. పోలీసులు తననే బట్టలూడదీసి కొట్టారని నానా హంగామా చేశాడు. హైదరాబాద్ లో తాగి బైక్ నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు చిక్కి క్రైం సీన్ క్రియేట్ చేసిన యువకుడి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శనివారం ( నవంబర్ 23) రాత్రి చంపాపేట చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ యువకుడు మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. పోలీసులనుంచి తప్పించుకునేందుకు నానా రభస చేశాడు.

నేను తాగిందే బీరు అంతమాత్రానా 90 శాతం చూపిస్తదా అని పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. బట్టలు చించుకొని..పోలీసులు తనపై దాడి చేశారంటూ అపరిచితుడు సినిమాలో హీరోల వింత వింత చేష్టలు చేశాడు. ఓ బండరాయితో పోలీసులపై దాడి చేసేందుకు వచ్చి.. ఆ తర్వాత పోలీసుల కాళ్లమొక్కడం వంటి మల్టీ స్ప్లిట్ పర్సనాలిటీలను పెర్ఫార్మెన్స్ చేశాడు. యువకుడి చేష్టలకు విస్తుపోయిన పోలీసులు కొంచెం తేరుకొని నవ్వుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు యువకుడి డ్రామాలు అన్నీ రికార్డు చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన ఇంటర్నెట్ యూజర్లు.. అపరిచితుడు సినిమాలో హీరో విక్రమ్ ను మించి యాక్టింగ్ చేశాడని సెటైర్లు వేస్తున్నారు.

# లేడీ వాయిస్‌తో ట్రాప్.. బట్టల వ్యాపారిని కిడ్నాప్ చేసి కోటి ఇవ్వాలని డిమాండ్..




**హైదరాబాద్ పెన్ పవర్:**సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రోజుకో కొత్త మార్గంలో నేరాలకు పాల్పడుతున్నారు. డబ్బున్న వాళ్లు.. వ్యాపారులను టార్గెట్ గా చేసుకుంటున్నారు. దీని కోసం కొందరు అమ్మాయిలను ఎరగా వేసి మోసాలకు పాల్పడుతున్నారు. లేటెస్ట్ గా రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో బట్టల వ్యాపారి కిడ్నాప్ కలకలకం రేపుతోంది. ఫ్లాట్ ఉందంటూ వ్యాపారికి కాల్ చేయించి కిడ్నాప్ చేశారు. అసలేం జరిగిందంటే..? ఇబ్రంహీం పట్నంకు చెందిన బట్టల వ్యాపారీ రచ్చ నారాయణకు ఒక లేడీస్ వాయిస్ తో కార్ ఇన్సురెన్స్ అంటూ కాల్ వచ్చింది. మాయమాటలు చెప్పి బొంగలూరు మెట్రో సిటీ దగ్గర కమర్షియల్ ఫ్లాట్ ఉందని..తక్కువ ధరకే ఫ్లాట్ మీకు నచ్చుతుందని ఒక్కసారి అక్కడికి రావాలని చెప్పారు. దీంతో వాళ్ల మాటలు నమ్మిన వ్యాపారీ డ్రైవర్ ను తీసుకుని కారులో చెప్పిన అడ్రస్ కు వెళ్లారు. కారు దిగగానే వెంటనే బట్టల వ్యాపారీ వెనక నుంచి వచ్చి తలకు గుడ్డ కట్టి కిడ్నాప్ చేశారు. బట్టల వ్యాపారీని ఒక రూమ్ లో బంధించి తలకు గన్ పెట్టి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే ఇంత సడెన్ గా కోటి రూపాయలు ఎలా వస్తాయని అన్నాడు. దీంతో విలువైన 10 డాక్యుమెంట్లపైన సంతకాలు తీసుకుని అతడిని రింగ్ రోడ్డు దగ్గర వదిలిపెట్టి పారిపోయారు. అనంతరం బాధితుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. ఆదిభట్ల పీఎస్ లో కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఎవరు కిడ్నాప్ చేశారు.? లేడి వాయిస్ తో ఫోన్ ఎందుకు చేయించారు. ఫ్లాట్ కొనుగోలు చేస్తారా అని అడిగి.. డాక్యుమెంట్లపైన సంతకాలు ఎందుకు తీసుకున్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## పంటను కాపాడుకునేందుకు ఓ రైతు ఏంచేశాడో చూడండి!

### మొక్కజొన్న పొలం చుట్టూ మైక్ లు ఏర్పాటు చేసిన రైతు

### హూయ్ అనే అరుపును పదే పదే వినిపించేలా ఏర్పాటు

### నెట్టింట వీడియో వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరుగాలం శ్రమించి రైతన్న పంట పండించి ప్రజల ఆహార అవసరాలు తీర్చుతుంటాడు. అయితే, విత్తు నాటినప్పటి నుంచి పంట చేతికొచ్చేంత వరకు రైతులకు అనేక రూపాల్లో కష్టనష్టాలు పొంచి ఉంటాయి. పక్షులు, జంతువులు కూడా పంటలను ఆశించి, నష్టం కలుగజేస్తుంటాయి. అయితే, ఓ రైతు తన మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు కొత్తగా ఆలోచించాడు. ఇంతకీ ఆ రైతన్న ఏం చేశాడంటే... పక్షులను "హూయ్" అని తరుముతున్నట్టుగా తన వాయిస్ ను రికార్డ్ చేశాడు. తన పొలం నాలుగు మూలల్లో నాలుగు మైక్ లు ఏర్పాటు చేసి, "హూయ్" అనే అరుపు పదే పదే వినిపించేలా ఏర్పాటు చేశాడు. దాంతో, పక్షులు నిజంగా అక్కడ మనుషులు ఉన్నారని భావించి దూరంగా వెళ్లిపోతాయన్నది రైతు ఆలోచన. ఇది బాగానే వర్కవుట్ కావడంతో, ఇతర రైతులు కూడా ఈ మైక్ ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. దీని తాలూకు వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## నిలోఫర్ పసికందు కిడ్నాప్ కేసును 6 గంటల్లోనే ఛేదించిన పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:**నిలోఫర్ దవాఖానాలో చిన్నారి కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు ఆరు గం టల్లోనే చిన్నారి ఆచూకీ కనుగొన్నారు. జహీరాబాద్ కు చెందిన హసీనా బేగం, గఫార్ దంపతులకు చెందిన నెల రోజుల బాబుకు జాండీస్ రావడంతో సిటీలోని నిలోఫర్ ఆసుపత్రిలో చేర్పించారు. శనివారం రాత్రి హసీనా బేగం బాబును ఎత్తుకొని ఉండగా.. ఆసుపత్రి సిబ్బందిని అని తల్లిని నమ్మించిన ఓ మహిళ బాబుని కిడ్నాప్ చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. బాబుని సిటీ నుండి కర్నూల్ వైపు తరలించారని గుర్తించి, జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఉండవెల్లి, అలంపూర్, మానవపాడు చెందిన పోలీసులు ఉండవెల్లి మండల పరిధి లోని పుల్లూరు టోల్గేట్ సమీపంలో వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఇవాళ తెల్లవారు జామున ఓమ్ని వ్యాన్ లో ముగ్గురు చిన్నారులతో ఆరుగురు కలిసి తీసుకెళ్తున్నట్లు గుర్తిం చారు. కిడ్నాపర్లను అదుపులోకి తీసుకొని నాంపల్లి పీఎస్ కు అప్పగించారు. అనంతరం పోలీసులు చిన్నారిని సేఫ్ గా తల్లి హసీనా బేగం వద్దకు చేర్చారు.

## సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్ఆర్ సీ

### ఇటీవల లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ పై దాడి

### రైతులపై కేసులు... అరెస్టయి సంగారెడ్డి జైలులో ఉన్న రైతులు

### రైతులను 5 గంటల పాటు విచారించిన మానవ హక్కుల కమిషన్

### ఈ వివాదాన్ని సుమోటోగా స్వీకరించిన ఎన్ హెచ్ఆర్ సీ



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు.

కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, నేడు సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది. ఎన్ హెచ్ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.

## మంత్రి ఉత్తమ్ ను కలిసిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ బాధితులు



**హైదరాబాద్ పెన్ పవర్:** పరిహారం కోసం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. సిద్ధిపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ MLA నర్సారెడ్డితో కలిసి హైదరాబాద్ జలసౌధలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు రైతులు. బాధితులకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఒంటరి మహిళలు, 18 ఏళ్లు నిండిన వారిని ఆదుకోవాలని కోరారు. గత BRS సర్కార్ తమ భూములు బలవంతంగా తీసుకొని పరిహారం ఇవ్వలేదన్నారు భాధితులు. మంత్రి ఉత్తమ్ కుమార్ తో భేటీకి ముందు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కలిశారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డినికి కలుస్తామన్నారు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులు

# శ్రీకృష్ణదేవరాయలకు ఏ ఫుడ్ ఇష్టం... టిప్పు సుల్తాన్ దేన్ని ఇష్టంగా తినేవారు?

- చరిత్రలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిన కొందరు రాజులు
- వారి పరాక్రమంతోపాటు వారికి ఇష్టమైన ఆహారం కూడా గ్రంథస్థం
- తీపి పదార్థాల నుంచి బిర్యానీ దాకా విభిన్నమైన అలవాట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**కొందరికి మిర్చీబజ్జీలు ఇష్టం... మరికొందరికి సమోసాలు నచ్చుతాయి... ఇంకొందరు గులాబ్ జామూన్ అంటే పడి చస్తారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కోరకమైన వెరైటీని ఇష్టపడుతూ ఉంటారు. మరి చరిత్రలో తమకంటూ స్థానం సంపాదించిన గొప్ప గొప్పవారు ఏమేం ఇష్టపడేవారో తెలుసా? నాటి చారిత్రక గ్రంథాలు, ఇతర అంశాల ఆధారంగా కొందరికి ఇష్టమైన ఆహార పదార్థాలేమిటో గుర్తించారు. ఆ వివరాలేమిటో చూద్దామా...

అఖండ భారత దేశాన్ని ఏలిన మొఘల్ చక్రవర్తులలో ముఖ్యుడైన అక్బర్ చక్రవర్తికి 'కిచిడీ' అంటే చాలా ఇష్టమట.

ప్రేమకు చిహ్నమైన తాజ్ మహల్ ను కట్టించిన మొఘల్ చక్రవర్తి షాజహాన్... 'షాహీ టుక్డా'ను ఇష్టపడేవారట. ఇది ఒక రకంగా 'డబల్ కా మీఠా' (బ్రెడ్ స్వీట్) వంటిదన్న మాట.

మైసూర్ రాజ్యాన్ని ఏలుతూ, బ్రిటిష్ వారికి చుక్కలు చూపించిన టిప్పు సుల్తాన్ 'మటన్ బిర్యానీ'ని అత్యంత ఇష్టంతో తినేవారట.

ఝాన్సీ రాణి లక్ష్మీబాయి గురించి తెలియనివారు ఉండరు. ఆమెపు 'పురన్ పోలి' (మనం ఉగాదికి చేసుకునే భక్ష్యాలు) ని బాగా ఇష్టపడేవారట.

పంజాబ్ రాజ్యాన్ని ఏలిన మహరాజా రంజిత్ సింగ్ కు 'దాల్ మఖానీ' అంటే చాలా ఇష్టమట. తమ రాచ వంటశాలలో రోజూ దానిని తప్పనిసరిగా వడ్డించాల్సిందేనట.

మేవార్ రాజు మహారాణా ప్రతాప్ 'భాటీ'గా పిలిచే రాజస్థానీ వంటకాన్ని చాలా ఇష్టంగా తినేవారట. ఒకప్పుడు దక్షణ భారతదేశాన్ని ఏలిన చోళ చక్రవర్తి రాజరాజ చోళుడు... 'కుళి పనియారం'గా పిలిచే తమిళ వంటకాన్ని ఇష్టంగా తినేవారట. ఇవి పునుగుల వంటివే అనుకోవచ్చు. చిట్టచివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్... 'జర్దా పలావ్' గా పిలిచే తీపి అన్నం వంటకాన్ని బాగా ఇష్టపడేవారట.

ఇక మనకు ఎంతో ఇష్టుడైన విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు... 'చింతపండు పులిహోర'ను అత్యంత ఇష్టంతో తినేవారట.

# కేసీఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితో సంకల్ప దీక్షలు.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:**నాటి తెలంగాణ కల.. మలిదశ ఉద్యమం.. సాధించిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి గుర్తుచేసుకున్నారు. అప్పటి ఉద్యమ స్మృతులను మీడియా ముఖంగా పంచుకున్నారు. మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001న గులాబీ జెండాను ఎగరేసిన నాయకుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్ అని.. మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. అందుకే.. నవంబర్ 29, 2009ను తెలంగాణ రాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా అభివర్ణించారు. ఆ సమయంలో 3 కోట్ల తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రం తమకు కావాలని నినదించారని అన్నారు. అలాగే.. కేసీఆర్ సచ్చుడే తెలంగాణ వచ్చుడో అన్న తెగువను ప్రదర్శించిన రోజది. ఈ నినాదంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ కదిలించిన సందర్భం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో మళ్లీ కేంద్ర పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష అని అభిప్రాయపడ్డారు. అందుకే.. నవంబర్ 29న 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్ష దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వం ఉద్యమంతోపాటు పరిపాలనలోనూ చెరగని ముద్ర వేసిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 26న సన్నాహక సమావేశాలు ఉంటాయని, 29న నిమ్స్‌లో అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లుగానూ కేటీఆర్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు కదంతొక్కి

విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 29న దీక్షా దివస్ చేపట్టి డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో ముగిస్తామని వెల్లడించారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఈ ఉత్సవాలు జరుపుతామని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతీ నాయకుడూ భాగస్వాములు కావాలని కోరారు.

## హైదరాబాద్ లో భారీ స్టాక్ ట్రేడింగ్ మోసం.. రూ. 8 కోట్లు టోకరా పెట్టిన కేటుగాళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో స్టాక్ ట్రేడింగ్ మోసం బయటపడింది. 8 కోట్ల 14లక్షల రూపాయల స్టాక్ ట్రేడింగ్ మోసాలకు పాల్పడ్డారు నిందితులు. సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంగా మోసాలకు పాల్పడినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో గుర్తించింది. ప్రముఖ వ్యాపారసంస్థల ప్రతినిధులుగా చలామణి అవుతున్నట్లు నటిస్తూ.. మార్కెట్ ట్రెండ్ లు, స్టాక్ సిఫారసులతో ప్రకటనలు చేశారు. నకిలీ స్టాక్ బ్రోకింగ్ లో చేరిన బాధితులకు గాలం వేశారు. స్పెషల్ యాప్ ల ద్వారా పెట్టుబడులను స్వీకరించారు. మోసపోయామని బాధితులు గుర్తించడంతో సైబర్ పోలీసులకు ఆశ్రయించారు. ప్రధాన నిందితులనున రాజస్థాన్ లో అరెస్ట్ చేశారు పోలీసులు.

## జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరేన్..! ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:**జార్ఖండ్ అసెంబ్లీ 2024 ఎన్నికల్లో జార్ఖండ్ ముక్తి మోర్చా ) పార్టీ ఘనం విజయం సాధించింది. తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంది. సీఎంగా నాలుగో సారి హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. నవంబర్ 26న హేమంత్ సోరేన్ సీఎంగా ఓత్ తీసుకోనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈరోజు(ఆదివారం (నవంబర్ 24) )సాయంత్రం 4 గంటలకు జార్ఖండ్ గవర్నర్ సంతోష్ గాంగ్వార్ ను కలవనున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన కోరనున్నారు. మంగళవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి రాహుల్ గాంధీ, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్, తేజస్వీ యాదవ్ వంటి ఇండియా కూటమి పెద్దలు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో JMM నేతృత్వంలోని కూటమి విజయం సాధించడం ద్వారా సోరెన్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమైంది. జేఎంఎం, కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ), సీపీఐ-ఎంఎల్‌లతో కూడిన కూటమి 81 స్థానాల్లో 56 సీట్లు గెలుచుకుంది. జేఎంఎంకు 34సీట్లు, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2 సీట్లు సాధించడంతో ఇండియా కూటమి కూటమికి వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు మార్గం సుగమం అయింది. మరోవైపు తన BJP ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. కేవలం 21 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 2000లో జార్ఖండ్ ఏర్పడిన తర్వాత బీజేపీ చెత్త ప్రదర్శనలలో ఇది ఒకటి.

# రాహుల్ ఫ్యూచర్‌పై నీలినీడలు.. జాతీయ పార్టీకి ఎందుకీ దుస్థితి..?

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ డేంజర్ బెల్స్ ఎదుర్కొంటున్నదా..? ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా సత్తా చాటలేకపోతున్నదా..? దీంతో ఇండియా కూటమి నేతలు ఆలోచనలు పడ్డారా..? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తుండడంతో కాంగ్రెస్ అగ్రనేతలు సైతం డైలమాలో పడినట్లుగా ప్రచారం జరుగుతున్నది.



ఇటీవల జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ కూటమికి అనుకూల ఫలితాలే వస్తాయని ప్రచారం జరిగింది. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని, కూటమిలో భాగస్వాములైన పార్టీలే అధికారాన్ని చేపడుతాయని సర్వేలు సైతం వెల్లడించాయి. కానీ.. హర్యానా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోవాల్సి వచ్చింది. అంతేకాకుండా గెలిచిన జమ్మూకశ్మీర్‌లోనూ కాంగ్రెస్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. కేవలం ఆరు సీట్ల వద్దే ఆగిపోయింది.నిన్న మహారాష్ట్ర, జార ఌడ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అయితే.. మహారాష్ట్రలో ఊహించని ఫలితాలు కాంగ్రెస్‌కు ఎదురయ్యాయి. కూటమితో ఖచ్చితంగా గెలిచి తీరుమని అనుకున్న కాంగ్రెస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. దీంతో ఫలితాలపై కాంగ్రెస్ అధిష్టానం పోస్టుమార్టం ప్రారంభించింది. గత పార్లమెంటల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు అంతో ఇంతో ఊరటనిచ్చాయి. అయితే.. అవే ఫలితాలు మహారాష్ట్రలోనూ రిపీట్ అవుతాయని ముందుగా నమ్మకం పెట్టుకుంది. కానీ.. బీజేపీ కూటమి ముందు కాంగ్రెస్ చేతులెత్తేయాల్సి వచ్చింది. ఇక ఈ ఫలితాలతో కాంగ్రెస్‌లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయా అన్న టాక్ నడుస్తున్నది. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అనుకున్న స్థాయిలో సీట్లు రాలేదు.జార ఌడ్ వరకు సోరెన్ సహకారంతోనే కూటమి విజయం సాధించిందని చెప్పాలి. ఈ రెండు రాష్ట్రాల ఫలితాలు ఇలా ఉంటే.. కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఊరటనిచ్చే అంశం ఏదైనా ఉంది అంటే అది వయనాడ్ ఉప ఎన్నికనే. అక్కడ పోయిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ గెలుపొందారు. ఆయన రాజీనామాతో ప్రియాంకగాంధీ పోటీ చేశారు. భారీ మెజార్టీతో గెలుపొందారు. మహారాష్ట్రలో స్థానిక అంశాలతోపాటు మహిళలు, యువతను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ వివిధ పథకాలను ప్రవేశపెట్టింది. అలాగే.. పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను అక్కడ ఉదాహరణగా చెబుతూ ప్రచారంలో పాల్గొంది. తెలంగాణ సీఎం నుంచి మొదలుకొని మంత్రులు కూడా ఇదే అంశాలతో మహారాష్ట్రలో ప్రచారం చేశారు. కానీ.. అవన్నీ కూడా మహాయుతి కూటమి ముందు నిలువలేకపోయాయి. దీనికి మరో కారణం కూడా ప్రచారం జరుగుతున్నది.

కాంగ్రెస్ అంటేనే గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అని ప్రచారం ఉంది. ఇక మహారాష్ట్ర ఎన్నికల సందర్భంలోనూ ప్రచారంలో పాల్గొన్న నేతలతోపాటు లోకల్ లీడర్లతో సమన్వయం లేకుండా పోయిందన్న ప్రచారం ఉంది. కూటమి నేతల మధ్య కూడా సఖ్యత లోపించిందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఒప్పందంలో భాగంగా కాంగ్రెస్ 101 సీట్లలో పోటీ చేసింది. కానీ.. ఆ పార్టీకి 16 స్థానాలు మాత్రమే దక్కాయి. మిత్రపక్షాల మీదనే చాలా వరకు ఆధారపడింది. అంతేకాదు.. గతంలో ఎప్పుడూ లేని విధంగా మహారాష్ట్రలో కాంగ్రెస్ మరింత బలహీన పడినట్లుగా తెలుస్తోంది. మహాయుతికి కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది. అయితే.. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కాంగ్రెస్ భవిష్యత్ మరింత ప్రశ్నార్థకంలో పడిపోయే ప్రమాదం ఉందన్న ప్రచారం జరుగుతున్నది. 1990లో శరద్ పవార్ నేతృత్వంలోని 49శాతం ఓట్లతో 141 సీట్లు సాధించింది కాంగ్రెస్. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోనూ మూడంకెల సీట్లకు ఏనాడూ చేరుకోలేదు. శరద్ పవర్ సొంత పార్టీ పెట్టడం వల్ల 1995లో కాంగ్రెస్ పార్టీ 80 సీట్ల వద్దే ఆగిపోవాల్సి వచ్చింది. దాంతో రెండో సారి అధికారానికి దూరమైంది. ఆ తరువాత వరుసగా చోటుచేసుకున్న పరిణామాలతో కాంగ్రెస్ ఏటా బలహీనపడుతూనే ఉంది. అందుకే గత మూడు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎప్పుడూ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది.

మరోవైపు.. ఈ టర్మ్‌లోనే జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భావించింది. కానీ.. జమిలీపై వ్యతిరేకత రావడం, పార్టీలు సైతం ఒప్పుకోకపోవడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అంతేకాకుండా జమిలీ సాధ్యాసాధ్యాలపై స్టడీ చేసేందుకు మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని నియమించారు. గత కొద్ది నెలల క్రితం కమిటీ రాష్ట్రపతికి నివేదిక అందించింది. జమిలీ ఎన్నికలు సాధ్యపడుతాయని తన నివేదికలో పేర్కొంది. దాంతో వచ్చే సార్వత్రిక ఎన్నికలను జమిలీ పద్ధతిలోనే నిర్వహించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే దీనికి సంబంధించి బిల్లు పెట్టాలని యోచిస్తోంది. ఈ క్రమంలో జమిలీకి కనుక గ్రీన్ సిగ్నల్ లభిస్తే ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను, పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. మరోవైపు.. వచ్చే నెలలోనే ఢిల్లీ ఎన్నికలు కూడా రాబోతున్నాయి. అక్కడ తాము ఒంటరిగానే పోటీచేస్తామని ఇప్పటికే ఆప్ ప్రకటించింది. కూటమి నుంచి తప్పుకున్నంత పనిచేసింది. దాంతో ఢిల్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఎలా గట్టెక్కుందో తెలియని పరిస్థితి ఉంది. బిహార్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఏమైనా ప్రభావం చూపుతుందా..? అసలు జాతీయ పార్టీకి ఇలాంటి పరిస్థితి రావడానికి గల కారణాలు ఏంటి..? అనేది పార్టీలోనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో రాహుల్ భవిష్యత్ మరింత ప్రశ్నార్థకంగా మారేలా ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా టాక్ వినిపిస్తోంది.

# జైలుకెళ్ళు బాసూ.. సీఎం సీటు పట్టు !

**హైదరాబాద్ పెన్ పవర్:**జైలు అంటే ఏమీ తీసిపారేయాల్సింది లేదు. అసలు ఈ జీవితమే పెద్ద జైలు అని తలలు పండిన మహా కవులు ఏనాడో చెప్పారు. అలాంటిది మనిషి సృష్టించిన జైలు అంటే భయం గియం అసలు ఎందుకు అని అంటున్నారు. మామూలు జనాలు జైలుకు వెళ్ళినా టైం కి ఫుడ్డు వంటివి అన్నీ సమకూరుతాయి.



అదే సెలబ్రిటీలు జైలులో ఉన్నా ఇంట్లో ఉన్నా ఒక్కటే. పైగా వారికి విపరీతమైన ఫ్రీ పబ్లిసిటీ కూడా వస్తుంది. ఇక పొలిటికల్ జనాలు జైలుకు వెళ్తే తడిసి మోయేలేనంత సెంటిమెంట్ కురుస్తుంది. అయ్యో పాపం అంటారు జనాలు. ఏమి పాపం చేశారని జైలులో వేశారని కరిగి కన్నీరు అవుతారు.

అందువల్ల జీవితంలో జైలుకు వెళ్ళిన ఏ రాజకీయ నేత కూడా ఓడిపోలేదు, వాడిపోలేదు. పైగా జైలుకు వెళ్ళి వచ్చాకా జనాలు బ్రహ్మాండమైన అధికార సింహాసనం సిద్ధం చేసి మరీ అప్పగిస్తారు. ఇది పవర్ ఫుల్ సెంటిమెంట్ గా మారింది. ఈ మధ్యనే తెలంగాణాకు చెందిన బీఆర్ఎస్ కీలక నేత కేటీఆర్ కూడా అరెస్ట్ చేయాలనుకుంటే చేసుకోండి అని అధికార పక్షానికి సవాల్ విసిరారు ఇక జైలుకి వెళ్ళి వచ్చిన వారంతా ఆ తరువాత కాలంలో ఏకంగా అధికారాలు అందుకుని ఒక్క లెక్కన వెలిగిపోయారు. గడచిన పదేళ్లలో దేశ రాజకీయాల్లో చూసుకుంటే వైఎస్ జగన్ జైలుకు వెళ్ళి వచ్చాకనే ఆయన ఇమేజ్ దారుణంగా పెరిగిపోయింది. ఏపీకి సీఎం అయ్యారు.

అలాగే ఏనాడూ కోర్టు మెట్లు ఎక్కని చంద్రబాబుని 53 రోజుల పాటు వైసీపీ ప్రభుత్వం జైలులో ఉంచింది. అంతే టీడీపీ చరిత్రలో కనీ వినీ ఎరుగని మెజారిటీతో గెలిచి చంద్రబాబు తిరుగులేని నేతగా ఏపీకి నాలుగోసారి సీఎం అయిపోయారు. అదే విధంగా 2016 ప్రాంతంలో రేవంత్ రెడ్డిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జైలు పాలు చేసింది.

ఆ తరువాత ఆయన పాపులారిటీ ఇంతకు వేయింతలుగా అన్నట్లుగా పెరిగిపోయింది. రేవంత్ రెడ్డి మొత్తానికి తాను అనుకున్న టార్గెట్ ని రీచ్ అయ్యారు. కేసీఆర్ ని దించేసి మరీ తెలంగాణాకు రెండవ సీఎం అయిపోయారు. ఇక లేటెస్ట్ గా చూస్తే జార ఌడ్ ఫలితాలలో జేఎంఎంకి చెందిన హేమంత్ సోరెన్ మరోసారి సీఎం అవుతున్నారు.

అవినీతి ఆరోపణల మీద ఆయనను గత ఏడాది జైలుకు పంపించారు. అయితే జైలు నుంచి వచ్చిన తరువాత ఆయన పార్టీని జనాలు విపరీతంగా ఆదరించారు. దాంతో మళ్లీ మీరే ముఖ్యమంత్రి అని పీఠాన్ని ఆయనకు అప్పగించారు. ఈ పరిణామం చూసిన వారంతా జైలుకు వెళ్తే ఇక సీఎం సీటు పట్టేసినట్లే అంటున్నారు. గత దశాబ్ద కాలంలో ఈ విధంగా జైలుకు వెళ్ళి వచ్చి సీఎం అయిన నాలుగవ నేతగా హేమంత్ సోరెన్ నిలిచారు.

జైలు సెంటిమెంట్ మీద చాలా కాలం క్రితమే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా విశ్లేషించారు. జైలుకు వెళ్ళడానికి భయం ఎందుకు అని కూడా ఆయన ప్రశ్నించారు. జైలుకు వెళ్తే ఏమీ కాదని అధికార అందలమే దక్కుతుందని కూడా అన్నారు. చంద్రబాబుని అరెస్ట్ చేసి జైలు పాలు చేయడం వైసీపీ తప్పిదంగా కూడా చాలా మంది విశ్లేషించారు. ఆయన తప్పకుండా సీఎం అవుతారు అని కూడా ముందే జోస్యం చెప్పిన వారు ఉన్నారు.ఇపుడు చూస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లో అరెస్టులు జైలు అన్న చర్చ సాగుతోంది. ఏ నేత అరెస్ట్ అవుతారు ఎవరు జైలుకు వెళ్తారు అన్నది కూడా అంతా చర్చించుకుంటున్నారు. కేటీఆర్ మీద కేసులు పెట్టి జైలులో వేస్తారా అన్నది ఒక చర్చ అయితే జగన్ మీద ఏసీబీ కేసులు పెట్టి ఆయనకు జైలు దారి చూపిస్తారు అని మరో చర్చ సాగుతోంది. అంటే జగన్ కనుక అరెస్టు అయి జైలుకు వెళ్తే ఇది రెండోసారి అని అంటున్నారు. ఇక కేటీఆర్ ని అరెస్ట్ చేస్తారా అన్నది మరో చర్చ. ఆయన అరెస్ట్ అయితే గులాబీ పార్టీకి మేలు జరిగినట్లేనా అన్నది మరో చర్చగా ఉంది.మొత్తం మీద చూసుకుంటే జైలుకు వెళ్తే సెంటిమెంట్ ప్రకారం వారికి మంచి పొలిటికల్ ఫ్యూచర్ ఉంటుందని అంటున్నారు. అయితే బయట పార్టీని జనంలోకి తీసుకుని పోయే యంత్రాంగం ఉండాలి. ఆ సెంటిమెంట్ ని క్యాష్ చేసుకునే వ్యూహాలు ఉండాలి. అవేమీ లేకుండా జైలుకు వెళ్తే మాత్రం ఊచలు లెక్కబెట్టడం తప్ప ఒనగూడే అదనపు ప్రయోజనం అయితే ఏమీ ఉండదనే అంటున్నారు.